ఘనంగా దసరా వేడుకలు

మొగుళ్లపల్లి: జమ్మిపూజలో పాల్గొన్న గ్రామస్తులు



మొగుళ్లపల్లి: రావణాసురుడి ప్రతిమను దహనం చేస్తున్న గ్రామస్తులు





కాటారం: దహనం అవుతున్న రావణాసురుడి ప్రతిమ

జిల్లా వ్యాప్తంగా దసరా వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జమ్మిచెట్టుకు శమీపూజను నిర్వహించారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో అయుధ పూజ చేశారు. ప్రజలు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో భాగంగా రావణాసుడి ప్రతిమను దహనం చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



చిట్యాల: దసరా వేడుకల్లో పాల్గొన్న మహిళలు



చిట్యాలలో..



మొగుళ్లపల్లి: ఆయుధపూజ నిర్వహిస్తున్న ఎస్సై అశోక్



మొగుళ్లపల్లి: పెదిసిల్లలో జమ్మి పూజలో గ్రామస్తులు



టేకుమట్ల: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ



చిట్యాలలో జమ్మి చెట్టుకు పూజ చేస్తున్న గ్రామస్తులు

క్లుప్తంగా

క్రీడల్లో గెలుపోటములు సహజం

కన్నాయిగూడెం: క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ రాష్ట్ర యూత్ కార్యదర్శి సూర్య అన్నారు. మండలంలోని ముప్పనపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడలు శుక్రవారం ముగిశాయి. గెలుపొందిన వారికి సూర్య బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్సర్ పాషా, సుమన్, బోట నాగేష్, భిక్షపతి, చిట్టెం శ్రీనువాస్, రాంబాబు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల అందజేత



ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని మేడారం సమీపంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన జంగా సాయిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు సంతోష్‌రెడ్డి, వెంకటేశ్‌రెడ్డి శుక్రవారం హైమాస్ట్ లైట్లను బహూకరించారు. రెడ్డిగూడెం, మేడారం గ్రామాల్లో ప్రధాన రోడ్ల వెంట ఏర్పాటు చేసేందుకు రూ.28వేల విలువగల హైమాక్స్ లైట్లను గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన తండ్రి సాయిరెడ్డి మృతి చెంది ఏడాది పూర్తయిన సందర్భంగా లైట్లను వితరణ చేసినట్లు తెలిపారు. దీంతో వారిని గ్రామస్తులు అభినందించారు.

గుడుంబా పట్టివేత

ఆత్మకూరు : గుడుంబా రవాణ చేస్తున్న ఇద్దరిని పట్టుకున్నట్లు సీఐ సంతోశ్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రేలకుంట గ్రామానికి చెందిన మూడు శారద 21 ప్యాకెట్లలో 42లీటర్ల గుడుంబాతో ఇదే గ్రామానికి చెందిన హలావత్ తిరుపతితో ఎక్సెల్ వాహనంపై ఆత్మకూరులో గుడుంబా విక్రయించేందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆత్మకూరు శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పట్టుబడినట్లు పేర్కొన్నారు. దీంతో గుడుంబా స్వాధీనం చేసుకుని ఇరువురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నర్సంపేట రూరల్ : చెన్నారావుపేటలోని జాగృతి స్కూల్‌లో 1999–2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు శుక్రవారం సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం నాడు తమకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, ప్రకాశ్, భిక్షపతి, హరిప్రసాద్, పూర్వవిద్యార్థులు కాసుల రవికుమార్, బాలకృష్ణ, రాజేశ్, రవి, అశోక్, కరుణాకర్, రాధిక, కవిత, కోరె దేవేంద్ర, చెవ్వ దేవేంద్ర, రజిత, భవానీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



టేకుమట్లలో దుర్గాదేవిని ఊరేగిస్తున్న భక్తులు

మొగుళ్లపల్లి: మండలంలోని మొగుళ్లపల్లి, ఇస్సిపేట, మేదరమెట్ల, మొట్లపల్లి, కోర్కిశాల తదితర గ్రామాల్లో దుర్గామాతను ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు భక్తులు పూజలు చేశారు. శుక్రవారం దుర్గామాతను వాడవాడల ఊరేగించి పెద్దవాగులో నిమజ్జనం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ భజన మండలి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల/టేకుమట్ల: చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని పలు గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజుల పాటు భక్తులు దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులు, ప్రజలు బాజాభజంత్రీలు, కోలాటం చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని చెరువులు, వాగుల వద్ద దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు.

గోవిందరావుపేట/మంగపేట: దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల నిమజ్జన వేడుకలు శుక్రవారం సాయంత్రం ప్రశాంతంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న అమ్మవారిని నిర్వాహకులు డప్పు, చప్పులు, డీజే మోతలు, నృత్యాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి చెరువులల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జన వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.



చిట్యాలలో దుర్గామాత శోభాయాత్ర



మొగుళ్లపల్లిలో..

అధ్వానంగా రహదారి

- రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు



కోతకు గురైన రోడ్డు

చిట్యాల: మండలంలోని ముచినిపర్తి నుంచి కొత్తపేటకు వెళ్లే ప్రధాన రోడ్డుపై ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డుకు అడ్డంగా రావడంతో రోడ్డు అధ్వానంగా తయారైంది. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులతో పాటు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా ఏదైనా వాహనం వస్తే అనేక అవస్థలు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఎదురెదురుగా ఎలాంటి వాహనాలైనా, ఎడ్ల బండ్లు వచ్చిన ఇబ్బంది తప్పడం లేదు. ఈ రోడ్డును దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం వేశారు. అప్పటి నుంచి కనీసం మరమ్మతులు కూడా నోచుకోకపోవడంతో ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరిగాయి. రెండేళ్ల క్రితం అధిక వర్షాల మూలంగా రోడ్డు మలుపుల వద్ద రోడ్డు కొట్టుకపోయింది. కనీసం మరమ్మతులు చేయాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వాహనదారులు ఏదైనా స్పీడ్‌గా వస్తే పెద్ద ప్రమాదం చోటు చేసుకునే దుస్థితి నెలకొంది. రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు డబుల్ రోడ్డుగా చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం..



చిట్యాల నుంచి ఏదైనా పని ముగించుకుని చల్లగరిగ మీదుగా ముచినిపర్తి నుంచి కొత్తపేటకు రాత్రి వేళలలో వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఎదురేదుగా ఏదైనా వాహనం వస్తే ముళ్ల పొదల్లోకి వెళ్లాల్సి వస్తోంది. అలాగే రోడ్డు అక్కడక్కడ గుంతలతో అధ్వానంగా ఉంది. ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా చేయాలి. అధికారులు రోడ్డుకు అడ్డంగా ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తక్షణమే తీసివేసే విధంగా చర్యలు చేపట్టాలి.

\- దొడ్డె శంకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు

ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ట్రస్టు సభ్యులు

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన సాద ఓదెలు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సంఘమిత్ర ట్రస్టు చైర్మన్ గుర్రపు రవీందర్, వైస్ చైర్మన్ గుర్రపు రాజయ్య శుక్రవారం పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట గుర్రపు నరేందర్, తోట సాగర్, సాద జోగులు, చిలుక రమేష్, గోస్కుల గట్టయ్య, తదితరులు ఉన్నారు.

పరామర్శ..



పరామర్శిస్తున్న నాయకులు

టేకుమట్ల: మండలంలోని వెంట్రావుపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు నేరేళ్ల తిరుపతి ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడి పక్కటెముకలు విరిగి చికిత్స పొందుతున్నాడు. కాగా బాధితుడిని మండల గౌడ సంఘం నాయకులు శుక్రవారం పరామర్శించారు. నేరేళ్ల రామక్రిష్ణ, శ్రీనివాస్, కాసగాని భిక్షపతి, కుమారస్వామి, కుమార్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ సాగర్

చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన మోకిడి రాజయ్య, మండ కల్యాణి ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రులప్ల చికిత్స పొందారు. దీంతో వారికి ఆర్థిక సాయంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించాడు. దీంతో లబ్దిదారులకు మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కట్టెకోళ్ల రాజు, నాయకులు నాగుల సాంబయ్య, యాదండ్ల గట్టయ్య, చిన్నా రాజు, సవలటి రవి, తోట్ల రవి, మేరుగు తిరుపతి, కంకణాల భాస్కర్, గుండు నగేష్, కైరిక రాజు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి నిమజ్జనానికి ఏర్పాట్లు



రథాన్ని సిద్ధం చేస్తున్న కమిటీ సభ్యులు

ఏటూరునాగారం: తొమ్మిది రోజులపాటు ఎంతో ఘనంగా కొనసాగిన దుర్గాదేవి ఉత్సవాలు ముగిశాయి. 11 రోజులపాటు దుర్గాదేవి భక్తులకు 11 అవతారాల్లో దర్శనమిచ్చింది. అయితే ఈ సంవత్సరం దుర్గాదేవి 11 అవతారాలు దాల్చడంతో ప్రత్యేకత సంచరించుకుంది. 10 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పదవతరాలను తిలకించడానికి భక్తులు మహిళలు దుర్గాదేవిని దర్శించుకుని తరించారు. మండల కేంద్రంలోని క్రాస్ రోడ్, రామాలయం, స్టార్ యూత్, అదేవిధంగా శివాలయంలో దుర్గాదేవి విగ్రహాల ఏర్పాటుచేసి 10 రోజులపాటు ఘనంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. మహిళలు యువత దుర్గాదేవి మాలను ధరించి ఈ పది రోజులపాటు దుర్గాదేవి సేవలు చేసుకున్నారు. శుక్రవారంతో ఉత్సవాలు ముగియడంతో శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గాదేవి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఏటూరునాగారానికి సమీపాన గల గోదావరి తీరంలో దుర్గాదేవిని కమిటీ సభ్యులు నిమజ్జనం చేయనున్నారు.

ప్రత్యేక పూజలు

మండలంలోని రామాలయం, స్టార్‌యూత్ తదితర ప్రాంతాల్లో రాజరాజేశ్వరి అవతారంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి దర్శించుకున్నారు.

గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి

మొగుళ్లపల్లి/టేకుమట్ల/మల్లూర్: దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహత్మ గాంధీ ఆశయాలను కొనసాగించచాలని పలువురు అన్నారు. మహత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామపంచాయతీల్లో, పలు పార్టీ ఆధ్వర్యంలలో గురువారం వేడుకలను నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలు, పోరాటాలను స్మరించుకున్నారు. గాంధీ చూపిన అహింస మార్గంలో యువత ముందుకు వెళ్లాలని సూచించారు.



మొగుళ్లపల్లి: పాత ఇస్సిపేటలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



మొగుళ్లపల్లిలో..



పర్లపల్లిలో..



టేకుమట్లలో..



మల్లూర్: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సన్మానం



వంశీని సన్మానిస్తున్న ఆదివాసీ ఉద్యోగులు

వాజేడు: మండల పరిధిలోని గుమ్మడి దొడ్డి గ్రామంలో గురువారం ఆదివాసీ ఉద్యోగుల సమ్మేళన కార్యక్రమాన్ని సీనియర్ ఉపాధ్యాయుడు ఇర్ప వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల సాధించిన మొడెం వంశీని, మరికొంత ఉద్యోగులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, పెండికట్ల రాంబాబు, వేణుగోపాల్ కృష్ణ, బాలాజీ, ఎర్ర ప్రశాంత్, నాగమణి, వినోద, రామ కృష్ణ తదితరులు ఉన్నారు.